# అతడెవరు?

జె.వి.బాబు

"మీ ఆవిడ ధైర్య సాహసాలను ప్రశంసించకుండా వుండలేకపోతున్నాను మిస్టర్ చక్రధర్! అర్ధరాత్రి ఇంట్లో చొరబడిన దొంగ హత్యాప్రయత్నం చేయబోతే, ఎదిరించి చంపేయడం... హేట్సాఫ్ టు హర్". హాల్లోనే సోఫాలో కూర్చుని చేతుల్లో ముఖం దాచుకుని వున్న ఆమెను చూస్తూ పలికాడు డి.సి.పి. వినయ్‌కుమార్.

చక్రధర్ ఇబ్బందిగా నవ్వాడు. 'తన శ్రీమతి ధైర్యసాహసాల విషయం ఎలా వున్నా, చనిపోయింది ఎవరైనా... జరిగింది ఓ హత్య. ఆమె ఓ వ్యక్తి ప్రాణాలు తీసింది. ...ఇది భరించలేనంత బాధ కలిగించే విషయం! అందువల్లే ఆమె ఎవ్వరికీ ముఖం చూపించలేనట్టు ముడుచుకుపోయి వుంది.

వినయ్, సి.ఐ. గోవర్ధన్ వైపు తిరిగి చెప్పాడు. "ఫార్మాలిటీస్ పూర్తిచేయించు."

"ఎస్సర్" సి.ఐ. గోవర్ధన్ హాల్లోనే పడి వున్న శవం వైపు అడుగువేసాడు. అప్పటికే ఫోటోలు తీయడం, ఛానల్స్‌వాళ్ళు శవాన్ని షూట్ చేయడం జరిగిపోయింది. డిపార్ట్‌మెంట్ తరఫున ఫింగర్ ప్రింట్స్ కలెక్షన్ లాంటివి జరుగుతున్నాయి.

డి.సి.పి. వినయ్ ఆమె దగ్గరగా నడిచాడు. "మేడమ్!...చట్టపరంగా కొన్ని ఫార్మాలిటీస్ వుంటాయి. మీకు ఇబ్బంది కలగకుండానే వాటిని కంప్లీట్ చేయిస్తాను... ఎనీహౌ ఐయామ్ అప్రిసియేటింగ్ యూ..."

ఆమె తలెత్తకుండానే రెండు చేతులు జోడించింది.

వినయ్ అక్కడినుండి బయటకు నడిచాడు.

* * *

మొబైల్ లిఫ్ట్ చేసాక డి.సి.పి. వినయ్‌కుమార్ కనుబొమలు ముడివడ్డాయి. "పది నిముషాల్లో నువ్వు నా ఆఫీసుకిరా గోవర్ధన్" అన్నాడు.

సి.ఐ. గోవర్ధన్ డిసిపి ఛాంబర్‌లోకి రావడంతోనే కొన్ని రిపోర్టులు అతడి ముందుంచాడు. "సార్! ఆ దొంగెవరో ట్రేస్ చేయడంకోసం రాష్ట్రవ్యాపితంగా వున్న ఈ తరహా నేరస్థుల ఫోటోలు పరిశీలించాను. అతడు ఇంతకుముందెన్నడూ నేరం చేసినవాడు కాదు. అలాగే పోస్ట్ మార్టమ్ రిపోర్ట్ పరిశీలించాను. కనీసం ఇరవై కత్తిపోట్లు వున్నట్టు, చాలా దారుణంగా హత్యచేసినట్టు వుంది. ఒక దొంగను అంత దారుణంగా చంపడం జరగదు. బహుశా పగ, ప్రతీకారాలు వున్నప్పుడే ఇలాంటి తీరున హత్యచేయడం జరుగుతుంది... వన్‌మోర్ థింగ్... ఫింగర్ ప్రింట్స్ రిపోర్ట్‌కూడా పరిశీలించాను. ఒక అపరిచితుడు- అదీ మగాడి వేలిముద్రలు దొరికాయి..."

వినయ్‌కుమార్ ప్రశ్నించాడు. "ఒకవేళ ఆ వేలిముద్రలు చక్రధర్... అదే అనూహ్య భర్తవి కావచ్చు కదా?!"


"కాదేమోనన్న అనుమానం... ఎందుకంటే, ఆ రాత్రి అతడు టూర్ వెళ్ళాడన్నది కన్‌ఫర్మ్. మీరన్న అనుమానం నాకూ కలిగింది. ఎంక్వయిరీ చేస్తే అతడు ఆ రాత్రి లేడన్నది నిజం.

"ఎందుకైనా మంచిది... అతడి ఫింగర్ ప్రింట్ కూడా కలెక్ట్ చెయ్యి."

"ఎస్సర్."

డిసిపి సాలోచనగా ఎటో చూస్తూ "సో! రాత్రి ఒక ఇంట్లో జరిగిన హత్య... ప్రీప్లాన్డ్ మర్డర్, లేదా యాక్సిడెంటల్‌గా జరిగిన మర్డర్ కావచ్చు. అది హత్య అయినప్పుడు చనిపోయింది దొంగ కాదు... మరెవరు?... అంత రాత్రివేళ ఆ ఇంటికి అతడెందుకొచ్చాడు?

ఆ సమయంలో... అదీ అనూహ్య భర్తలేని సమయంలో ఆమెతో మరో వ్యక్తి ఎందుకున్నాడు? అతడు అప్పటికే అక్కడ వున్నాడా లేక వచ్చాడా? అనూహ్యకు, హంతకుడికి- హతుడికి మధ్యవున్న సంబంధం ఏమిటి?...



కేసులో చాలా ప్రశ్నలే ఉత్పన్నమవుతున్నాయి..." తనలో తాను అనుకుంటున్నట్టుగా పైకే అన్నాడు.

సి.ఐ. గోవర్ధన్ చెప్పాడు. "అందుకే సార్! మనం ఈ కేసుని మరో కోణంలో ఎంక్వయిరీ చేస్తే బాగుంటుందేమోనని అనుకుంటున్నాను."

"ఎలా?"

"ఆమె మొబైల్‌ని ట్రాపింగ్‌లో పెడితే చాలా విషయాలు బయటకొస్తాయి".

'అంత అవసరమా?' అనబోయి... గోవర్ధన్ ఇంట్రస్ట్ చూసాక "సరే! ఆ ఏర్పాట్లేవో చూడు నా పర్యవేక్షణలోనే కేసు నడిపిద్దాం" ఒప్పుకున్నాడు డి.సి.పి.

"థాంక్యూ సార్" సి.ఐ. గోవర్ధన్ సెల్యూట్ చేసి బయటకు నడిచాడు.

* * *

"మిస్టర్ చక్రధర్!... మీరోసారి పోలీస్‌స్టేషన్ వరకూ రావాలి."

అవతలివైపు గొంతు కంగారుగా వినిపించింది. "ఎందుకు సార్?"

"వివరాలు ఇక్కడే చెపుతాను. మీరు వెంటనే రావాలి."

"అలాగే సార్."

సి.ఐ. గోవర్ధన్ మొబైల్ కట్ చేసాక, మరో నెంబర్‌కి కాల్ చేసాడు. "అలర్ట్ కండి. మేబీ పది నిముషాల్లో ఆ నెంబర్ నుండి కాల్ వెళ్ళొచ్చు."

పదిహేను నిముషాల తర్వాత చక్రధర్ స్టేషన్‌లో అడుగుపెట్టాడు.

లోపలికొస్తూనే "సార్! అర్జంట్‌గా రమ్మన్నారు..."

అతడి ముఖంలో భయం కదలాడుతోంది! నేరం బయటపడుతుందన్నప్పుడు కనిపించే భయం, సహజంగా వుండే భయానికి మధ్య తేడా 'పోలీసాఫీసర్స్'కి తెలిసిపోతుంది. పోలీసులంటే జనంలో వుండే భయమే అతడిలో కనిపిస్తోంది. అంత భయస్తుడు నేరం చేయలేడు... బట్, సహజంగా భయపడేవాడిని మరింత భయపెట్టడం పోలీసులకో అలవాటు.

"మిస్టర్ చక్రధర్! మీ ఫింగర్ ప్రింట్స్ కావాలి?"

"ఎందుకు?"

"వివరాలేమీ అడక్కండి... ఇచ్చేసి వెళ్ళండి."

"అ... అలాగే సార్."

ఓ కానిస్టేబుల్ వచ్చి చక్రధర్ ఫింగర్ ప్రింట్స్ తీసుకున్నాడు.

"మీరిక వెళ్ళొచ్చు."

"థాంక్యూ...థాంక్యూ సార్."

అతడు వెళ్ళిపోతుంటే, అదోలా చూసి కుర్చీలో వెనక్కు వాలాడు సి.ఐ. గోవర్ధన్. మనిషి రిలాక్స్‌గా కనిపించినా, మనసులో టెన్షన్ వుంది.

'మొబైల్... మొబైల్... ఇంకా రింగ్ కావడం లేదేంటి?...'

మొ... బై... ల్... రింగయ్యింది.

గోవర్ధన్ బటన్ ప్రెస్‌చేసి "హలో..." అన్నాడు.

"మీరు చెప్పిన ఫోన్ నెంబర్ ట్రాపింగ్ చేసి, రికార్డ్ చేసాం... మీరు వెంటనే వస్తే..."

"వస్తున్నాను."

సి.ఐ. గోవర్ధన్ బయటకు నడుస్తూనే డిసిపికి మెసేజ్ పెట్టాడు.

* * *

"వాసూ! నాకు భయంగా వుంది... ఒకవేళ పోలీసులకు నామీద అనుమానం వచ్చిందేమో. లేకపోతే చక్రధర్‌ని పోలీస్‌స్టేషన్‌కి ఎందుకు పిలుస్తారు?"

"అనూహ్యా!... నువ్వు మరీ భయపడుతున్నావ్... చనిపోయింది 'దొంగ'అని అందరూ నమ్మేసారు.

ఇక ఆ యాంగిల్‌లోనే వాళ్ళు ప్రొసీడ్ అవుతారు. ... నువ్వేం భయపడకు" మగ గొంతు ధైర్యం చెపుతోంది.

"మరి చక్రధర్‌ని...?!"

"ఏవో ఫార్మాలిటీస్ కంప్లీట్ చేయించడానికి పిలిచి వుంటారు."

"సరే! నేను మళ్ళీ ఫోన్ చేస్తానులే" అనూహ్య ఫోన్ కట్ చేసింది.

డిసిపి వినయ్, సి.ఐ. ముఖంలోకి చూసాడు.

"సో!... మనందరం రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళాం. చనిపోయింది 'దొంగ'అంటూ ప్రెస్‌కి కూడా చెప్పేసాం."

"ఆ సమయంలో ఆమె చెప్పిన ఇన్‌ఫర్మేషన్‌ని గుడ్డిగా నమ్మడంవల్ల అలా రాంగ్ ట్రాక్‌లోకి వెళ్ళాం సార్" సి.ఐ. గోవర్ధన్ సంజాయిషీ ఇచ్చుకున్నట్టుగా పలికాడు.

"నేనైతే ఆమెకు కాంప్లిమెంట్ కూడా ఇచ్చానుగా.." వినయ్ నవ్వాడు. సి.ఐ. కూడా ఆ నవ్వులో జత కలిపాడు.

"... సరే! ... ఇంతకీ ఆమె ఫోన్ చేసిన ఆ సెల్ నెంబర్ ఎవరిదో, అతడెక్కడుంటాడో డీటైల్స్ సేకరించండి. వారిద్దర్ని ఫాలోఅప్ చేస్తున్నప్పుడే నాకు ఇన్ఫర్మేషన్ ఇవ్వండి. నెక్స్ట్ స్టెప్ గురించి నేనే చెపుతాను."

"అలాగే సార్."

❊ ❊ ❊

సి.ఐ. గోవర్ధన్ రిసీవ్డ్ నెంబర్ అడ్రస్ తీసుకుని వెళ్తే, ఆ అడ్రస్ 'ఫేక్' అని తెలిసింది. ఎవరో తప్పుడు అడ్రస్‌తో మొబైల్ కనెక్షన్ తీసుకున్నారు. మొబైల్ కనెక్షన్ కోసం తప్పుడు అడ్రస్ ఇచ్చాడంటే అతడు తప్పకుండా క్రిమినల్ యాక్టివిటీ బ్యాక్‌గ్రవుండ్ వున్నవాడే అయి వుంటాడు. మరి అలాంటి వ్యక్తితో చక్రధర్ లాంటి బిజినెస్ మాగ్నెట్ మిసెస్‌కున్న రిలేషన్ ఏమిటి?

సేకరించిన ఇన్‌ఫర్మేషన్ డి.సి.పికి పోస్ట్‌చేస్తే, తను అన్నాడు. "మొబైల్ టవర్స్‌నుండి ఆ వ్యక్తికి వెళ్ళే కాల్స్‌నిబట్టి, ఎక్కడున్నాడో తెలుసుకోవచ్చుగా."

"తెలుసుకోవచ్చు. కాని ఎలా వుంటాడో తెలియకుండా జనం మధ్యన వుండే వ్యక్తిని గుర్తుపట్టి పట్టుకోవడం కష్టమేమో సార్."

"మరేం చేద్దాం?"

"అనూహ్యనే ఆ వ్యక్తి దగ్గరకు వెళ్ళేలా చేస్తే...?!"

"ఎలా?"

"జస్ట్! కాసేపు అతడి మొబైల్‌కి ఇన్‌కమింగ్, అవుట్ గోయింగ్ కాల్స్ కట్ చేసి, చిన్న డ్రామా ప్లేచేస్తే చాలు."

డిసిపి నవ్వి అన్నాడు. "ప్రొసీడ్".

❊ ❊ ❊

"హలో!... హలో! నమస్కారమండి... ఈ ఇంట్లో ఒక వ్యక్తి కడుపునొప్పితో అల్లాడిపోతున్నాడు. తను మాట్లాడలేని స్థితిలో వుంటే, మొబైల్‌లో మీ నెంబర్ చూసి కాల్ చేస్తున్నా..." మీరు వెంటనే ఇక్కడి కొస్తే...

"నేనా?!... ఈ ఇంటి పక్కనే వుంటాను. ... త్వరగా రండి... లేకపోతే చచ్చిపోతాడేమో..."


సి.ఐ. గోవర్ధన్, ఫోన్‌లో మాట్లాడిన కానిస్టేబుల్‌కేసి అభినందన పూర్వకంగా చూసాడు. క్షణమాగాక మొబైల్‌లో మరో నెంబర్ రింగ్ చేసి చెప్పాడు. "ఇప్పుడామె ఇంటినుండి బయల్దేరుతుంది. ఏమాత్రం అనుమానం రాకుండా తనను ఫాలోకండి. మీ మూవ్‌మెంట్‌ని ఎప్పటికప్పుడు నాకు చెపుతూ వుంటే... నేనూ ఆ టైమ్‌కి ఆ ప్లేస్ చేరుకుంటాను."

ఇన్‌స్ట్రక్షన్స్ ఇచ్చాక గోవర్ధన్ బయటకు నడిచి, జీప్ ఎక్కాడు.

జీప్ ముందుకు కదిలింది.

"సార్!... మరో పది నిముషాల్లో మేము హంతకుడ్ని కలుసుకోబోతున్నాం..."

"అతడ్ని రౌండప్ చేయండి. నేనూ అక్కడికొ



ఆమెను చూస్తూ చిన్నగా నవ్వాడు. "వాసు ఆరోగ్యంగానే వున్నాడు. మేడమ్! కాకపోతే ఇంకా మాకు చిక్కలేదు. అతడు ఇక్కడికి తప్పకుండా వస్తాడు కాబట్టి, రాత్రి లోపు మాకు దొరికిపోతాడు. ఈలోపు మీరు స్టేషన్‌కి వచ్చి, 'మీరన్న ఆ దొంగ ఎవరు? ఈ వాసు ఎవరు? అసలా రాత్రి ఏం జరిగిందో చెపితే బాగుంటుంది."

స్తాను." సి.ఐ. ఫోన్‌కి రిప్లయ్ ఇచ్చాడు డి.సి.పి. వినయ్‌కుమార్.

❊ ❊ ❊

'కారు ఆ వీధి మలుపు దగ్గర ఆగింది.

ఆమె కారు దిగి వడివడిగా ఆ ఇంటి వైపు వెళ్ళింది.

ఇంటికి తాళం కప్ప వేలాడుతుండడంతో షాక్ తిన్నట్టు వెనుతిరిగింది.

అదే క్షణం వంద అడుగుల దూరంలో బైక్ ఆగింది. బైక్ దిగి తన వైపే వస్తున్న వారిద్దర్నీ చూడడంతోనే ఆమె మనసులో ఏదో అనుమానం కదలాడింది.

వారిద్దరూ ఆమె దగ్గరగా వెళ్ళారు.

ఆమె అడుగు ముందుకేయబోయింది. వాళ్ళు చేతులు అడ్డుపెట్టారు.

"ఏయ్!... ఏమిటిది?"

"మరో పది నిముషాల్లో మా సి.ఐ. వస్తాడు. ఎందుకో, ఏమిటో ఆయనే చెపుతాడు." వారిద్దరిలో ఒకడు ఆమెకు చెప్పాడు.

పది నిముషాలకన్నా ముందే గోవర్ధన్ అక్కడికి చేరుకున్నాడు.

ఆమెను చూస్తూ చిన్నగా నవ్వాడు. "వాసు ఆరోగ్యంగానే వున్నాడు. మేడమ్! కాకపోతే ఇంకా మాకు చిక్కలేదు. అతడు ఇక్కడికి తప్పకుండా వస్తాడు కాబట్టి, రాత్రి లోపు మాకు దొరికిపోతాడు. ఈలోపు మీరు స్టేషన్‌కి వచ్చి, 'మీరన్న ఆ దొంగ ఎవరు? ఈ వాసు ఎవరు? అసలా రాత్రి ఏం జరిగిందో చెపితే బాగుంటుంది."

తనను చుట్టుముట్టిన పోలీసుల్ని చూసాక, ఆమె పెదవులు బిగపట్టి, నెమ్మదిగా అడుగులు ముందుకేసింది.

❊ ❊ ❊

"వాసు, నా తమ్ముడు..."

డి.సి.పి. వినయ్‌కుమార్, సి.ఐ. గోవర్ధన్ ముఖాలు చూసుకున్నారు.

అనూహ్య వారి ముఖాల్లోకి చూడకుండా చెప్పుకుపోసాగింది. "... వాడు చిన్నప్పటినుండి ఎవ్వరి మాట వినేవాడు కాదు. చెడు సావాసాలు చేసేవాడు అలా...అలా వాడు నేర ప్రపంచంలోకి వెళ్ళిపోయాడు. దేశంలో ఎక్కడెక్కడో తిరుగుతూ హత్యలు, మానభంగాలు చేస్తూ కరడుగట్టిన నేరస్థుడిలా మారిపోయాడు. మా అమ్మానాన్న వాడి గురించి అప్పుడప్పుడు వినేవారు. కుమిలిపోయేవారు. వాడెప్పుడూ మా ఇంటికి వచ్చేవాడుకాదు. ఒకసారి రావడానికి ప్రయత్నించినా వాళ్ళు రానివ్వలేదు. అసలు వాడు తమ బిడ్డకాదన్నట్టే ప్రవర్తించేవారు... ఈలోపు నేను కంప్యూటర్ ప్రొఫెషనల్‌గా మారి జాబ్‌లో జాయినయ్యాను. అక్కడే పరిచయమైన చక్రధర్‌తో నాకు పెళ్ళి జరిగింది. మా కాపురం ఆనందంగా సాగుతోంది. చక్రికి వాసు గురించి తెలియదు. నాకో తమ్ముడు వున్నాడని మాత్రమే తెలుసు.

నెలరోజుల క్రితం నేనూ, చక్రి షాపింగ్‌కి వెళ్ళినప్పుడు వాసు నన్ను చూసాడు. మా కారుని ఫాలో అయ్యి వచ్చి, ఇల్లు చూసాడు. అప్పటినుండి మా వారు లేనప్పుడు నన్ను కలిసేవాడు. ఎంతయినా తోడ బుట్టినవాడు. అందుకే ఆదరించాను. భోజనం పెట్టాను... ఆరోజు మావారు టూర్ వెళ్తున్నారని తెలిసి, వాడు ఆ రాత్రి మా ఇంట్లోనే గడిపేందుకు ప్లాన్ చేసుకుని వచ్చాడు. మేమిద్దరం కలసి భోం చేసాం... వాడికి ఓ రూమ్ చూపించాను. అందులో పడుకున్నాడు. అర్ధరాత్రి అలికిడికి లేచి హాల్లోకొచ్చేసరికి వాడు, మరొకరితో పోట్లాడుతూ కత్తితో పొడుస్తున్నాడు. అసలేం జరుగుతుందో అర్థంకాలేదు. గాయపడినవాడు పెద్దగా అరిచాడు. వాడి నోరు మూసేసి వాసు మళ్ళీ పొడిచాడు. ఆ అరుపులకి చుట్టుపక్కల ఇళ్ళల్లో లైట్లు వెలిగాయి... జనం మా ఇంటివైపు వస్తున్నారని గమనించిన వాసు వాడిని కసితీరా పొడిచాక, కత్తిని తెచ్చి నా చేతిలో పెట్టి చెప్పాడు. 'వీడు నాకు శత్రువు. చాలా రోజులుగా నన్ను చంపాలని ప్లాన్ చేస్తున్నాడు. ఈరోజు నేనే ఇంటికి రావడం చూసినట్టున్నాడు... ప్లాన్ చేసాడు. వాడే పోయాడు... నువ్వు ఈ కత్తి పట్టుకో. దొంగ ఇంట్లో దూరితే, తప్పించుకోవడానికి చంపేసానని చెప్పు. మనకు మరోదారి లేదు'... 'వాడు వెనుక ద్వారం నుండి బయటకెళ్ళిపోయాడు. అప్పటికే తలుపు చప్పుడు... తప్పనిసరై తలుపులు తెరిచాను... శవం చూసి జనం బిత్తరపోయారు... నేను అల్లి చెప్పిన కథ విన్నాక ఆశ్చర్యపోయారు... మావారు మార్గమధ్యంనుండే వెనుతిరిగి వచ్చేసారు...'

'ఎంత రక్తసంబంధమైనా నేరస్థుడి మీద ప్రేమ చూపిస్తే చిక్కుల్లో పడక తప్పదు". ఈ నిజం తెలుసుకోక ఈమె చిక్కులు కొని తెచ్చుకుంది' ఆమెకేసి జాలిగా చూసాడు డి.సి.పి వినయ్‌కుమార్.

అదే క్షణం సి.ఐ. మొబైల్ రింగయ్యింది. మొబైల్‌లో మాట్లాడిన అతడు డి.సి.పి.కేసి చూసి చెప్పాడు.

"వాసు దొరికాడు." ★